




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

గురువారం 3 జూలై 2025

# పేలుడు ప్రాంతాన్ని సందర్శించిన మీనాక్షి నటరాజన్ ప్రజలకు భరోసా

- పేలుడు ప్రాంతంలో పరిస్థితులను పరిశీలించిన మీనాక్షి నటరాజన్




- పరిశ్రమలో భద్రత నిబంధనల విఫలమైందని కార్మిక సంఘాల ఆందోళన
- పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంఘటనపై తీవ్ర దిగ్భంది వ్యక్తం చేశారు
- దిగివచ్చిన పరిశ్రమ యాజమాన్యం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి పరిహారం
- తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు 10 లక్షలు
- స్వల్పంగా గాయపడ్డ వారికి ఐదు లక్షలు
- గుర్తించిన మృతదేహాలు స్వస్థలాలకు తరలింపు



మిగతా 4లో

## కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు

### పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ కిషన్

*జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100*



*రోజుల ప్రాణాలిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 31 వ రోజు జరిగిన కార్యక్రమాల్లో కమిషనర్ కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి జియో ట్యాగింగ్ ప్రారంభించారు. అనంతరం వార్డులలో వీధి కుక్కల బెడద నివారించేలా అనిమల్ బర్త్ కంట్రోల్ కొరకు వీధి కుక్కలను సిబ్బంది పట్టి ఏ బి సి సెంటర్కు తరలించారు. అనంతరం వార్డులలో కురిసిన వర్షానికి చెత్తాచెదారాన్ని తొలగించే చర్యలను పరిశీలించారు. అన్ని వార్డులను శుభ్రంగా ఉంచేలా నిరంతరం చూడాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, ఏ ఈ కిష్టయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.*

## అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

- అభివృద్ధిలో అగ్రగామి మెదక్ నియోజకవర్గం
- మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3.65 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





- మెప్మా ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన ఎమ్మెల్యే
- మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు 03 కోట్ల 53 లక్షలు రుణాలకు చెక్కు అందజేత

: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మిగతా 5లో

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బెజ్జంకి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పోతారం గ్రామ పంచాయతీలో ఇటీవల మృతిచెందిన మానాల రాజవ్వ,తోట్ల మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.బుధవారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుల చిత్రపటానికి పూలతో ఎమ్మెల్యే శ్రద్ధాంజలి ఘటించారు.ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణీ పోచయ్య తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి పరామర్శ..**

రెడ్డికుంట పల్లి చెందిన మృతురాలు మానాల రాజవ్వ కుటుంబ సభ్యులను బుధవారం మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలతో ఆరేపల్లి శ్రద్ధాంజలి ఘటించారు.బోనగిరి మహేందర్,దొంతరవేణీ మహేశ్ అయన వెంట ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం

- పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- జిల్లాలో 2,500ఎకరాల్లో సాగు లక్ష్యం
- భారీ రాయితీతో డ్రిప్పు పరికరాల అందజేత
- సబ్సిడీపై మొక్కలు పంపిణీ అంతర పంట సాగు కు రాయితీ





- హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

# ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజా

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు : నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ సూర్య మెజార్ న్యూస్ : ప్రజా పాలన ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందించే కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మరాఠీ రామా గౌడ్ మన్నె భీమ్ పెద్దాపురం రాజు గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంబాద్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా అడుగులు వేస్తూ ఇందిరమ్మ రాజ్యం రావాలి అనేదే ఇందిరమ్మ కళను నెరవేరుస్తున్న ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన పేర్కొన్నారు అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగా రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడడంతో అతనిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరాఠి యాద గౌడ్, ఉపాధ్యక్షులు హరిజన రాజు దాడిగి అర్జున్ దాడిగా నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాజీ ఎంపీటీసీ మేఘమాల కిషన్ ఉదయ్ కుమార్ అశోక్ సురేష్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ యాదవ్ ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అతిథిగా వచ్చి కొల్చారం గ్రామానికి చెందిన నార్జియా బేగం సంబంధించిన ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు

కొల్చారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ అనంతరం రంగంపేట, అప్పాజీపల్లి తుక్కాపూర్, పైతర, కోనాపూర్, మాందాపూర్, ఏనగండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు అన్ని గ్రామాలలో కూడా కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ టి పి సి సి రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్. గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) సీనియర్ నాయకులు యేళ్ల గారి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి అక్రమ్ గోవర్ధన్ శ్రీశైలం అంశాన్ని పల్లి తాజా మాజీ సర్పంచ్ మన్నే శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా చందానగర్ మెడికవర్ హాస్పిటల్

## డా. సూర్య ప్రకాష్ సబ్బు 'బెస్ట్ డాక్టర్ అవార్డ్'

రామచంద్రపురం మేజర్ న్యూస్ : డాక్టర్స్ డే సందర్భంగా చందనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు డా. సూర్య ప్రకాష్ సబ్బు గారికి 'ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్' వారు 'బెస్ట్ డాక్టర్ అవార్డ్' ను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ – "డా. సూర్య ప్రకాష్ గారు తమ వైద్య సేవల ద్వారా అనేక మంది రోగులకు నూతన జీవం ప్రసాదించారు. గ్యాస్ట్రోఎంటరాలజీ రంగంలో ఆయన అందిస్తున్న సేవలు మరియు ప్రజలలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైనది" అని పేర్కొన్నారు. అవార్డును స్వీకరించిన డా. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ – "ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను కలిగిస్తోంది. ప్రజల ఆరోగ్యానికి నిబద్ధంగా పని చేయడం నా ధ్యేయం. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మెడికవర్ హాస్పిటల్




సెంటర్ హెడ్ మల్లేష్ గారు,వైద్య సిబ్బంది మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్ర స్థలాన్ని శుభ్రం చేయండి మున్సిపల్ కమీషనర్ కిషన్ కి వినతిపత్రం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో కొన్ని సంవత్సరాలక్రితం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం సర్వే సంఖ్య 284లో ఒక ఎకరం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. అట్టి స్థలంలో అధికారులు అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టలేదు. బుధవారం బాలాజీ నగర్ కి చెందిన కొంతమంది యువత గుండ్ల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం బాలాజీ నగర్ లో నిరూపయోగంగా ఉన్న అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చెసిన స్థలాన్ని శుభ్ర పరిచి యువత అందులో అట స్థలంగా వాడుకునేందుకు అవకాశం కల్పించాలంటూ వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే ఆ స్థలంలో భవన వ్యర్థాలు, చెత్త, చెదారంతో పాటు కొన్ని నిరూపయోగ మొక్కలతో నిండిపోయిందని అట్టి స్థలన్ని శుభ్ర పరిచి యువకులకు క్రీడా సామర్థ్యం పెంచుకోవడానికి ఆ స్థలాన్ని శుభ్రం చేయించాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం బాలాజీ నగర్ యువకులు కమిషనర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరీష్, అర్జున్, ఆనంద్, ఆదర్శ్, యువరాజ్, విజయ్, ప్రిన్స్, కుందన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నవరత్నాలయ దేవస్థానంలో

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పల్లకి సేవ




సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఉత్తర నక్షత్రం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో ఉన్న శ్రీ మణికంఠ అయ్యప్ప దేవాలయంలో బుధవారం భక్తిశ్రద్ధల మధ్య పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తుల గాన, వాద్యమేళాలతో కూడిన శోభాయాత్రగా అయ్యప్ప స్వామిని పల్లకిలో ఊరేగింపు చేశారు. కార్యక్రమాన్ని శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాము గురుస్వామి నేతృత్వంలో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని "స్వామీ శరణం అయ్యప్ప" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. స్థానిక విభిన్న కమిటీలు, సేవా సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి.

# పట్టణీకరణ పల్లెల్లో ప్రచారపు పైతలాలు

## : స్థానిక సంస్థల అభ్యర్థుల ప్రచారం వెనుక అసలైన కథ

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని కొన్ని ప్రధాన గ్రామ పంచాయతీల్లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ముందుండగానే రాజకీయ (ఆశావహులు) తమ హస్తకళలను చూపించేందుకు రంగంలోకి దిగారు. రోడ్లు లేని కాలనీలు, డ్రైనేజీ లేని ప్రాంతాల్లో తాము సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టుతున్నామని ప్రచారం చేసుకుంటూ ఓటర్లను ఆకర్షించేందుకు తహతహలాడుతున్నారు.

**ప్రచారం పేరుతో అభివృద్ధి పనులు?**

అసలు వీరి అభిప్రాయం ప్రజల పట్ల సేవా దృక్పథమా? లేక అధికారానికి మోజా? అనే సందేహం ప్రజల్లో మొదలవుతోంది. కొన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల లేమిని రాజకీయ అవకాశంగా మార్చుకుంటూ ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసి, తాము పనులు చేస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు.

**వాస్తవంగా ఇది ప్రజాప్రయోజనమా, లేక ప్రచారపు నాటకమా?**

ప్రజలే డబ్బులు కలిపి మౌలిక సదుపాయాల కోసం స్వయంగా ఏర్పాట్లు చేసుకుంటే, ఆ బాధ్యత అధికారులది కాదా? పంచాయతీకి, ప్రభుత్వానికి, ఎంపీడీవో కార్యాలయానికి ఎందుకు ఫిర్యాదు చేయకుండా తమ డబ్బులు వెచ్చించి పని చేయాల్సి వస్తోంది?

**బిల్లుల గేమ్ – ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణలు**

కార్యాచరణ పూర్తయ్యాక, కొంతమంది ఆశావాహులు తామే పనులు నిర్వహించామంటూ గ్రామపంచాయతీ ద్వారా లేదా ఎమ్మెల్యే/ఎంపీ నిధుల కింద బిల్లులు ప్రాసెస్ చేయించుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా అయితే ప్రజల డబ్బుతో పనులు చేసి, అనంతరం ప్రభుత్వ నిధులు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు వీటిని గమనించి అభివృద్ధి పనులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నాను.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్ నివారణ పట్ల ఎస్ఐ రాజేష్, అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని ఎవరైనా ఓటీపీలు అడుగుతే చెప్పవద్దన్నారు. పోలీస్ అధికారులమని వాట్సాప్ కాల్ చేస్తే రెస్పాండ్ కావద్దన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైనట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవరత్నగా పాస్టర్

## ప్రశాంత్ బెంజిమెన్ ఎంపిక




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జాతీయ ఉత్తమ సేవరత్న అవార్డు -2025 సంవత్సరమునకు గాను ప్రముఖ సంఘ, సమాజ సేవకులుగా రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటి సభ్యులు ప్రకటించారు. ఈ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ గారికి హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సంధర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ నందు 2025 జాతీయ సేవరత్న అవార్డును నిస్వార్ధమైన స్వచ్ఛంద సేవకులు, సంఘ సేవకులు కుల మత వర్గాభేదాలు లేకుండా మనుషులంతా ఒక్కటేనని చాటి చెపుతూ నిరంతరం ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్నటువంటి బెతిస్తా ప్రార్ధన మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారికి అభినందించి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డులో ప్రధానానికి సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ మాట్లాడుతూ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక కావడం సంతోషం కలిగించిందని ఈ అవార్డు ఎంపిక ద్వారా ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుటకు ప్రోత్సాహకంగా ఉందని రానున్న రోజులలో ఇంకా ఎక్కువ మొత్తంలో సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతుగా శాయాశక్తుల కృషి చేస్తానని, అవార్డు రావడానికి ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డ్ ఎంపిక పత్రాన్ని అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలకక్షన్ కమిటీ మెంబర్ సామ్రాట్ గోవర్ధన్, పల్పునూరి శేఖర్, కొనదొడ్డి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొండేరి బాల్ చంద్రం(45) అనారోగ్యంతో బుధవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మృతిని దహన సంస్కారాలకై గ్రామ బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్మెటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురంరాజు, రాములు గౌడ్, చిట్టి సదాశివలింగం, మావురం వినయ్,వీరమల్లు బాలయ్య,తదితరులు పాల్గొన్నారు

# బండపల్లి గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ నిరేష్



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం బండపల్లి గ్రామాన్ని ఎస్ఐ నీరేష్ సందర్శించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం

సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అవగాహన కల్పించడం జరిగింది.

# తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వరంలో ముందంజ

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ గుప్త



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని నూతన క్యాన్సిక్ సంవత్సరంలో గవర్నర్ లయన్ అమర్ నాథ్ గారి సారథ్యంలో జులై ఒకటవ తేదీ నుంచి యేడాది పొడవున చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం నేటితో శుభారంభం చేసి మంగళవారం ఉదయం స్కంద షష్టి పురస్కరించుకొనిసుబ్రమణ్య స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బర్త్ డే భాయ్ పోల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. అలాగే వ్యవసాయ రైతు దినోత్సవం సందర్భంగా పంట పొలాల వద్ద సేద్యం చేస్తున్న రైతుల సన్మానించి సత్కరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా తూప్రాన్ లోని మజ్ధా క్లాసిక్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ డాక్టర్ కల్లూరి సంతోష్ కుమార్, లయన్ డాక్టర్ కుమార్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ చంద్ర, డాక్టర్ బ్లెస్సి, సి.హెచ్.సి సూపరింటెండ్ డాక్టర్ అమర్ సింగ్ లను ఘనంగా సన్మానించి మెమెంటోలతో సత్కరించారు. అనంతరం చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా సి.ఏ లయన్ నాగరాజు గౌడ్, శేఖర్, బుక్క వివేక్ లను ఘనంగా సన్మానించారు. హమాలీ కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్, ఫ్రూట్ జ్యూస్ పంపిణీ చేశారు. అడ్డ మీది లేబర్ లకు గొడుగులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆయుర్వేదాసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు, కిష్టాపూర్ కు చెందిన చిన్నభాగని పోచమ్మ తోపాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత డయాబెటిస్ శిబిరం నిర్వహించి ఉచితంగా డయాబెటిస్ స్క్రీనింగ్ చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే సుష్మా హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా పూర్తి చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉదయం అడ్డ మీది లేబర్ కు అల్పాహారం టిఫిన్ లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం రోడ్డున వెళ్ళు నిరుపేద అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ ఒక రోజులో 15 కి పైగా సేవల లక్ష్యంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ సేవలు చేసి ముందంజ లో నిలిచిందని చెప్పడం గర్వంగా ఉందని అన్నారు. ప్రతి సభ్యుడిని సమీకరించి, క్లబ్‌ను ఉత్తేజపరచడం లక్ష్యంగా ప్రభావవంతమైన కార్యకలాపాలను అందించాలన్నారు. సాధించడమే కాదు... చరిత్ర సృష్టించడమే లక్ష్యంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ ఉత్తమ సేవలు అందిస్తుందన్నారు. అందరినీ కలుపుకొని మనం మరింత సేవ చేద్దాం అని పిలుపునిచ్చారు.లయన్ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగి మిగతావారికి స్ఫూర్తిని నింపుదాం అని అన్నారు.శుభరంభ్ లయన్స్320డి

వుయ్ సర్వ్ మిషన్ 1500కే లో మేము సైతం భాగస్వాములమై చేయుతను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, సెక్రెటరీ లయన్ డాక్టర్ జానకిరామ్. ట్రెజరర్ లయన్ నీల ప్రవీణ్ కుమార్, లయన్ కృష్ణా రెడ్డి, లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, లయన్ వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ కుమ్మరి రమేష్, లయన్ డాక్టర్ సంతోష్ కుమార్, లయన్ డాక్టర్ కుమార్, లయన్ ఆశాజ్యోతి పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ చకిలం సంతోష్ కుమార్ గుప్త, డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ సచిన్ చంద్ర, డాక్టర్ బ్లెస్సి తదితరులు పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న పలువురు అరెస్టు

పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు...ఏడుపాయల శివారులో ఉన్న ప్రైవేటు సత్రాల్లో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ మేరకు జూదం ఆడుతున్న కౌడిపల్లి, హత్నూర, చేలప్ చెడ్ మండలాలకు చెందిన 10మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.74,350నగదు, 9 సెల్ ఫోన్లు, 2కార్లు, 5బైక్ లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం ఆడుతున్నట్లు గుర్తిస్తే వారి గురించి సమాచారం అందించాలని సూచించారు.

# మహిళపై అత్యాచారం

పాపన్నపేట మేజర్ న్యూస్: ఓ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మెదక్ కు చెందిన ఓ మహిళకు(28)కు ఒక కూతురు ఉంది.కాగా కొన్నేళ్లుగా తన భర్తకు దూరంగా ఉంటుంది.కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్న తన చెల్లెలి వద్దకు వెళ్లింది.మంగళవారం సాయంత్రం తిరిగి మెదక్ వచ్చేందుకు బయలు దేరగా ఆమె చెల్లెలి భర్త ఆమెను బైక్ పై ఎక్కించుకున్నాడు.మార్గమధ్యలో ఏడుపాయల అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆమె అతని నుండి తప్పించుకుని అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయి విషయాన్ని ఇంట్లో వారికి తెలిపింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ఒక గొప్ప వరం మామిడిపల్లి మాజీ సర్పంచ్ అమిత్ పాషా



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు ఒక గొప్ప వరం లాంటిదని మండలంలోని మామిడి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమిత్ పాషా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ పథకం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఎంతగానో సహాయ పడుతుందని తెలిపారు అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం

● పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం ● జిల్లాలో 2,500ఎకరాల్లో సాగు లక్ష్యం ● భారీ రాయితీతో డ్రిప్పు పరికరాల అందజేత ● సబ్సిడీపై మొక్కలు పంపిణీ అంతర పంట సాగు కు రాయితీ ● హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్టం మొదటి స్థానం లో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...** మెదక్ జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యం కేటాయించగా, ఉద్యాన శాఖ లో అధికారుల కొరత ఉన్నందున, గత 15 రోజుల క్రితం ప్రతీ %ూజుూ% వారిగా 30 ఎకరాల చొప్పున లక్ష్యంగా కేటాయించడం జరిగింది. తదనుగునంగా ఇప్పటివరకు గుర్తించిన రైతులు వివరాలను, తదుపరి కార్యచరణ గురించి సమీక్షించారు.



మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1677 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెవెల్ లో సమీక్షలు నిర్వహింస్తునందున, మిగిలిన లక్ష్యాలను కూడా త్వరితగతిన వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. దేశానికే సరిపడా పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రైతులకు ఉందని గమనించి ఉద్యాన శాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్

సిస్టం ని రాయితీ పైన అందిస్తుందన్నారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ..ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు . మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని..ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. నాటిన 4 ఏట నుంచి 30 ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ పామ్ తోటల ఫలసాయం అందుతుందన్నారు

ఆయిల్ పామ్ పంట పండించడం ద్వారా రైతు సుస్థిర ఆదాయం నికరంగా ఎకరాకు 1,50, 000 పొందవచ్చని, చీడ పీడలు బాధ తక్కువగా ఉంటుందని, కోతుల, ప్రకృతి వైపరీత్యాల, దొంగల బెడద ఉండదు కావున వరి వేసే రైతులు పంట మార్పిడి దిశగా ప్రోత్సహించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా కాకుండా ప్రభుత్వం తరుపున రాయితీలు ఎకరాకు రూ.50,918/- చొప్పున అందిస్తున్నది.

కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరుగుచున్నది.

ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, రాష్ట్రీయ ఆఫీస్ నుండి మెదక్ జిల్లా



కు స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన ఉద్యాన జాయింట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు %వీ/ం%. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. 9X9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్దతి లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చును. అని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , మెదక్ ఉప సంచాలకులు విజయ నిర్మల, నర్సాపూర్ వ్యవసాయ ఉప సంచాలకులు సంధ్యా రాణి, కౌడిపల్లి ఉప సంచాలకులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు ,పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ రావు మరియు ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తార డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రమేష్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రమేష్ బుధవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.

గత నెల 30న ప్రిన్సిపల్‌గా పనిచేసిన రత్న ప్రసాద్ సేవల విరమణ చేయడంతో, ఈయన స్థానంలో జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న డా. రమేష్‌కు తార కళాశాలలో అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మానము నిర్వహించారు. డాక్టర్ రమేష్ విద్యారంగంలో అనుభవం, పరిపూర్ణత కలిగినవారని, కళాశాల అభివృద్ధికి ఆయన నాయకత్వం కీలకంగా ఉంటుందని అధ్యాపకులు పేర్కొన్నారు.

## వట్పల్లి మండలం ,షాహెద్ నగర్ ( గట్టుపల్లి) లో)

### తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసిన ఎంఈఓ గోపాల్ రెడ్డి



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలంలోని షహెద్ నగర్, గట్టుపల్లి, గ్రామంలో బుధవారం నాడు ఎంఈఓ గోవింద్ రెడ్డి తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించినారు. 10 సంవత్సరాల నుండి గ్రామంలో మూతపడిన పాఠశాలను జూన్ 12వ తేదీన అప్పటి కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా పునః ప్రారంభించడం జరిగినది. స్కూల్ బిల్డింగ్ తదితర వసతులు లేనందున పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు మొగ్గు చూపడం లేదని తెలుపగా. కలెక్టరు స్పందించి అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చినారు. అదేరోజు కలెక్టర్ స్థానచలనంజరిగింది. కొత్త కలెక్టర్ అమ్మకు ఎంఈఓ గోవింద్ రెడ్డి విశయాన్నంత తెలియజేసినందున,23బి 6బి2025 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాఠశాల స్థితిని పరిశీలించి, గదుల నిర్మాణానికి 13 లక్షల రూపాయలు ఎస్టిమేషన్ చేసి కలెక్టర్కు పంపించినారు. ఎంఈఓ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, కేవలం రెండు నెలల్లో స్కూల్ బిల్డింగ్ పూర్తి చేసి, పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇవ్వడం చేత, తల్లిదండ్రులు స్పందించి 15 మంది విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్ చేసినారు. రెగ్యులర్ టీచర్లను నియమించినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోవింద్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి శ్రీమతి విజయలక్ష్మి, గ్రామ పెద్దలు,, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేలుడు ప్రాంతాన్ని సందర్శించిన మీనాక్షి నటరాజన్ ప్రజలకు భరోసా

● పేలుడు ప్రాంతంలో పరిస్థితులను పరిశీలించిన మీనాక్షి నటరాజన్ ● పరిశ్రమలో భద్రత నిబంధనల విఫలమైందని కార్మిక సంఘాల ఆందోళన ● పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంఘటనపై తీవ్ర దిగ్భంది వ్యక్తం చేశారు ● దిగివచ్చిన పరిశ్రమ యాజమాన్యం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి పరిహారం ● తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు 10 లక్షలు ● స్వల్పంగా గాయపడ్డ వారికి ఐదు లక్షలు ● గుర్తించిన మృతదేహాలు స్వస్థలాలకు తరలింపు

పఠాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని పాషా మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్ పరిశ్రమలో ఇటీవల జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో బుధవారం ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి సిగాచి పరిశ్రమలో ఘటన ప్రమాదంపై సందర్శించారు. పేలుడు ప్రాంతానికి మూడంతస్తుల భవనం కుప్పకూలడం, రియాక్టర్ బ్లాస్ట్ దాటికి ఈ ప్రమాదం సంభవించిందా, లేదా హెయిర్ డ్రయ్యర్ ప్రెషర్ తో బ్లాస్ట్ అయ్యిందా, అనే కోణంలో విచారణ చేపట్టారు, శక్తిలాల కింద కార్మికులు మృతి చెందడం చాలా దురదృష్టకరం, ఎక్కడి కార్మికులు అక్కడే కొట్టుమిట్టులాడుతూ మాంసపు ముద్దల, వలె ప్రాణాలు వదిలారు. తక్షణమే ప్రభుత్వం ద్వారా మృతుల కుటుంబాలకు భరోసాగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. 40 మంది కార్మికులు మృతి చెందడం చాలా బాధాకరం అని ఆమె అన్నారు. 33 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు వారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఆమె తెలిపారు.

మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్, మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి, నీలం మధు ముదిరాజ్ ,కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిగాచి పరిశ్రమ కార్మికులను పరామర్శించారు.

ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.... పరిశ్రమ పేలుడు దాటికి కార్మికులు మంటలు అంటుకొని మరణించారు.



మంటల తాకిడికి మాడి బూడిదైన కార్మికులను చూస్తే కంటతడి వేసింది. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు తరచూ పరిశ్రమలను విజిట్





చేయాలని వారు విన్నవించారు. కార్మికుల ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబీకులు ఎక్కడున్నారు మా వాళ్ళు అంటూ ఎదురుచూస్తున్న సంఘటనలు చూస్తే మనసు చలించింది అని ఆమె మీడియా సమావేశంలో తెలిపారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

✦ అభివృద్ధిలో అగ్రగామి మెదక్ నియోజకవర్గం ✦ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3.65 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
✦ మెప్మా ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన ఎమ్మెల్యే ✦ మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు 03 కోట్ల 53 లక్షలు రుణాలకు చెక్కు అందజేత
: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.

బుధవారం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యులు మైనం పల్లి రోహిత్ రావు. ఈ సందర్భంగా మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు 30 కోట్ల రూపాయల తో మెదక్ చర్చి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశామన్నారు. ఈరోజు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో. 03 కోట్ల 65 లక్షలు రూపాయలతో సుభాష్ నగర్ కాలనీలో కోటి 40 లక్షల రూపాయల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశామని,2 కోట్ల 13 లక్షల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చిలో మేన్ గేట్ నుండి చర్చి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. 8 లక్షల రూపాయల వ్యయంతో వెంకట్రావు నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంనిర్మాణానికి
శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నాలుగేళ్లలో మెదక్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు.
ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారు
అనంతరం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు శానిటేషన్ పరికరాలు రైన్ కోట్స్, మాస్కులు, పంపిణీ చేశారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్
శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్స్,ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్



రాహుల్ రాజ్ అన్నారు బుధవారం హవేలీ ఘన్పూర్ మండలం లోని రాజపేట్ మరియు కొత్తపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను మరియు గ్రామ పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు

**సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

ప్రతి లబ్ధిదారుడికి పథకాలు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరమని..ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయమన్నారు అలాగే, లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు





తీసుకుంటున్నామన్నారు . ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు
గ్రామాలకు పరిశుభ్రంగా ఉంచాలని మురుగనీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని,ప్రజలు పరిసరాలు వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలని, ప్రజలు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, దోమల నిర్మూలనకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా డెంగ్యూ మలేరియా విష జ్వరాలు సోకకుండా ఉంటాయని . చెప్పారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సాగుకు 3 వేల ఎకరాలకు నీటి విడుదల

## మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి



అందోల్ మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను రేణుకా ఎల్లమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నీటిని వదిలారు. బుధవారం ఇరిగేషన్ శాఖ జోగిపేట డిప్యూటీ ఇఇ విక్రం, ఏఈ మజహార్ ఆలీ ల ఆధ్వర్యంలో లిఫ్ట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అందోల్, అల్లాదుర్గం, వాట్పల్లి మండల రైతులు ఖరీఫ్ సీజన్‌లో ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను లిఫ్ట్ పథకం ద్వారా నీటిని వదిలినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి ఆరువేల చొప్పున 9 రోజుల్లో రూ.9వేల కోట్లు విడుదల చేసిందన్నారు. ఈ పథకం ద్వారా వివిధ మండలాల పరిధిలోని 40 చెరువులు, కుంటలను నింపుతారన్నారు. రైతులు ఈ సీజన్‌లో ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదన్నారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్ పథకం చైర్మన్ లింగాగౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, మాణిక్యంగౌడ్, రమేశ్ గౌడ్, అక్సాన్‌పల్లి సొసైటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, టేక్మాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, ఎంపీఓ సోంనారాయణ, పార్టీ నాయకులు రాజిరెడ్డి, శంకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వం ఉండాలి ఎస్సై నారాయణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నారాయణ సూచించారు మరో రెండు రోజుల పాటు మారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు పంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు అవసరమైతే పోలీసులకు సంప్రదించాలని తెలిపారు.

## క్రమశిక్షణ అలవర్చుకోవాలి : ఏఎస్సై శంకర్ రావు



బెజ్జంకి,మేజర్ న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఏఎస్సై శంకర్ రావు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు,క్రమశిక్షణ,మైనర్ డ్రైవింగ్,సామాజిక మాధ్యమాల వినియోగం వంటి అంశాలపై ఏఎస్సై శంకర్ రావు అవగాహన కల్పించారు.గుట్కాలు,డ్రగ్స్ కు అలవాటు పడి జీతాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.
విద్యార్థుల నడవడికను వారి తల్లిదండ్రులు గమనించాలన్నారు.బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా,
## వట్పల్లి వైదులందరికి ఘన సన్మానం

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ వట్పల్లి వారి ఆధ్వర్యంలో మండలంలోని డాక్టర్ల అందరిని లైన్స్ క్లబ్ ఆఫ్ వట్టిపల్లి వారు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. లైన్స్ క్లబ్ చైర్మన్ కిషన్ రావు మాట్లాడుతూ, వైద్యో నారాయణః అన్నట్లు, ఆపద సమయములో, నిస్వార్ధంగా సేవలందిస్తూ, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, బాధ్యత నిర్వహిస్తున్న డాక్టర్ లందరికీ నమః సుమాంజలులు అన్నారు. మెంబర్ కే పెద్దన్న మాట్లాడుతూ, బుద్ధి జ్ఞానం నేర్పేవాడు గురువు అయితే ప్రాణాన్ని కాపాడే వాడు డాక్టరు. డబ్బు ముఖ్యం కాదు జబ్బు ముఖ్యం .ఎక్కువ ఆశించకుండా తక్కువ ఖర్చుతో డాక్టర్లు సేవా అందించాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో ఫలువురు డాక్టర్లు, దిగంబర్ రావు,వెంకట్రావు, మారుతి ,ఎండి అలీ ,మొదలగు వారు పాల్గొన్నారు.




# కురిసిన వర్షం మురిసిన రైతన్నలు



వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి ,మండలంలోని , వివిధ గ్రామాలలో సోమవారం రాత్రి వర్షం కురిసిన భారీ వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేశారు మొన్నటి వరకు ముఖము చాటేసిన వరుడు కరుణించి వర్షం నిన్న కురిసిన వర్షం కురవడంతో, రైతన్నలు ఎంతో సంతోశపడుచున్నారు. వేసిన పునాస పంటలకు బంగారం కురిసినట్లు అయినదని, నిన్న మొన్నటి వరకు గుడులలో దేవుళ్ళ పూజలు నిర్వహించి, కప్ప పెళ్లిళ్లు చేసినందుకు, ఫలితం లభించిందని రైతులు మాట్లాడుకుంటున్నారు. పునాస పంటలపై ఆశ వదులుకున్న రైతులు, మందులు వేయడం ప్రారంభించినారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





మద్దూర్/మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అన్నారు. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ సీజన్ వ్యాధుల పట్ల బుధవారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల చుట్టూ వర్షాకాలంలో మురుగునీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. మురికి నీటి నిల్వ ప్రదేశాల్లో దోమలు చేరి రోగాల బారిన పడతారన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు అన్నారు. అనంతరం గ్రామంలోని వీధులలో వర్షపు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏ ఎన్ ఎం ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలపై
## అవగాహన కల్పించిన ఎస్సై



రేగోడు మేజర్ న్యూస్: సైబర్ నేరాలపై ఎస్సై పోచయ్య విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం రేగోడు మోడల్ స్కూల్ లో అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచితులు ఫోన్ చేసి ఫోన్ కు వచ్చిన ఓటీపీలు, చెప్పండి అని అడిగిన వారికి చెప్పవద్దని వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు, వైర్లకు ముట్టుకోవద్దని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసి మోసపోవద్దు
## : జోగిపేట ఎస్ఐ పాండు




అందోల్ మేజర్ న్యూస్: అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసి మోసపోకూడదని జోగిపేట ఎస్ఐ సీహెచ్. పాండు అన్నారు. బుధవారం అందోలు బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దేవీదాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసంగిస్తూ సైబర్ క్రైం, డ్రగ్స్, ఫోక్సోయాక్ట్, బాల్య వివాహాలకు సంబంధించి వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరంగా పోలీసు సేవలు కావాల్సి వచ్చినప్పుడు 100 నంబరుకు డయల్ చేయాలని సూచించారు. విద్యార్థులు పెడదారిపట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పాత్య బాల్య వివాహాలు చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవద్దన్నారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, డ్రగ్స్ వినియోగంతో బానిసలుగా మారి మన ఆరోగ్యం మన అదుపులో ఉండదన్నారు. మైనర్‌లను లైంగికంగా వేదించడం వల్ల ఫోక్సో కేసు నమోదయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల గూర్చి అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల4 న జరిగే కాంగ్రెస్ మీటింగ్ ను మాలలు బహిష్కరించండి
## - ఉమ్మడి జిల్లా మాలల సంఘం బాధ్యులు దేవరాజ్



రేగోడు మేజర్ న్యూస్: ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ను మాలలు బహిష్కరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా మాలల సంఘం బాధ్యులు దేవరాజ్ బుధవారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లో మాలలకు అన్యాయం జరిగిందని ఈ మీటింగ్ కు మాలలు వెళ్లకుండా బహిష్కరించాలని పేర్కొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**- పెబ్స్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేయడాని నిరసిస్తూ ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెబ్స్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక సదాశివపేట చందాపూర్ గ్రామంలో ఉన్న పెబ్స్ పెన్నార్ పరిశ్రమలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చాక కార్మికుల అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం మార్చేస్తుంది. కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేస్తుంది, స్వాతంత్రం రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తుంది. కార్మికుల యొక్క పని గంటల సమయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తుంది. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో మళ్లీ 12 గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది. పరిశ్రమల్లో పని చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయకుండా కాంట్రాక్టు క్యాజువల్ మ్యాప్స్ ఎఫ్టిసి పేరుతో పని చేయించుకొని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. వీరికి పర్మనెంట్ ఉండదు చట్టపరమైన సౌకర్యాలు కూడా అమలు చేసే అవకాశం లేకుండా పోతుంది. పెట్టుబడిదారుల కార్పోరేట్ సంస్థల లాభాలు పెంచడానికి కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చివేస్తుంది. దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిపి ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయం చేయడం జరిగిందన్నారు. ఈ సదాశివపేట ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్ మల్లేశం, శ్రీనివాస్, మోహన్ చారి, రవి పాండురంగం, శ్రీరామ్ మూర్తి, శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్, రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడు న్యాయస్థానికి గైర్హాజర్
## -నోటీసులు జారీ చేసిన జిల్లా న్యాయమూర్తి

బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన కల్లూరి శ్రావణ్(22)పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ,పోక్సో కేసుల్లో నిందితుడిగా కేసు నమోదవ్వగా.నిందితుడు న్యాయస్థానానికి గైర్హాజరవుతుండడంతో నేరస్తుడిగా పరిగణిస్తూ జిల్లా న్యాయమూర్తి నోటీసులు జారీ చేసినట్టు ఎస్ఐ తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 7,2025న నిందితుడు జిల్లా న్యాయస్థానానికి హాజరవ్వాలని న్యాయమూర్తి అధేశించారని.నిందితుడు న్యాయస్థానానికి గైర్హాజరైతే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరిక జారీ చేశారు.

# సీగాచి పేలుడు వంటి ఘటనలతోనైనా అధికారులు అలసత్వం వీడాలి

### - సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 2):**
సంగారెడ్డి జిల్లా పాశమైలారం సీగాచి పరిశ్రమలో జరిగిన పేలుడులో 19 మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇటువంటి దుర్ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేయాలని బుధవారం సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. మునుపటి బీఆర్ఎస్ పాలనలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో జరిగిన అనేక ప్రమాదాల్లో కార్మికులు మృతిచెందినప్పటికీ, మంత్రులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని, సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించకపోవడం నిర్లక్ష్యంగా ఉందన్నారు. అయితే నేటి ప్రభుత్వంలో సీఎం, మంత్రులు ఘటన స్థలాన్ని సందర్శించడం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పాజిటివ్ అభివృద్ధిగా అభివర్ణించారు. అయితే పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణ అవసర మని, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై కఠిన చట్టాలతో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా జీడిమెట్ల, గాంధీనగర్, బాలానగర్ పారిశ్రామిక వాడల్లో అనుమతుల్లేకుండానే కెమికల్ నిల్వలు కొనసాగుతున్నాయని తెలిపారు. నైపుణ్యం లేని కార్మికులను తక్కువ జీతాలకు నియమించడం, కార్మికుల వివరాలను ప్రభుత్వానికి ఇవ్వకపోవడం వంటి వ్యవహారాలు ఎదురవుతున్నా యని తెలిపారు. ఇలాంటి పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీగా పరిశ్రమల లోపాలను అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నామని ఉమా మహేష్ తెలిపారు.

# ఖర్గే సభను విజయవంతం చేయండి

### : తోటకూర వజ్రేష్ యాదవ్

### బోడుప్పల్‌లో సమన్వయ సమ్మేళనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, జూలై 2):**
జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరుగనున్న "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం ఈ సభలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బోడుప్పల్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నియమిత ఇంఛార్జిలు శశికళ యాదవ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గజ్జల కాంతం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ... "దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తున్న మల్లికార్జున ఖర్గే గారి నాయకత్వం గర్వకారణం. ఈ సభలో నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనాలి. ప్రతి గ్రామం నుంచి కనీసం 200 మంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి," అని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు బ్లాక్, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులకు, మాజీ మేయర్లకు, చైర్మన్లకు దిశానిర్దేశం చేశారు. ప్రచారంలో తక్కువతనంగా ఉండకూడదని, ప్రతి కార్యకర్త కార్యాచరణ పట్ల చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, శాంతి కోటేష్, మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, భీమిడి జైపాల్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మామిడ్ల ముత్యాలు యాదవ్, తుంగతుర్తి రవి, ముప్పా రామరావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో పాల్గొన్న నియోజక వర్గ పార్టీ నేతలు..

# పేదల అభ్యున్నతికి బిజెపి ప్రభుత్వం కృషి..

### ▸▸ అల్లాపూర్‌లో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎంపి నిధులతో బోర్ ▸▸ బిజెపి కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):
పేదల అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ లక్ష్యమని కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక బిజెపి నేతలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు దృష్టికి తీసుకు రావడంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపి నిధుల ద్వారా బోర్ వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో బిజెపి గెలుపునకు అవకాశాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో అధికారం ఉంటే కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సందని బిచ్చన్న, మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పేరుమీదే వెంకటేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేష్, గాదె మల్లేష్, వెంకటయ్య,వడ్డె మల్లేష్, ప్రశాంత్, శివ, బూత్ అధ్యక్షుడు సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించిన మోత్కూర్ వెంకటేష్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):**
వర్షాలతో చిద్రమైపోయిన రోడ్డుతో పాదాచారులు వాహనదారులు అనునిత్యం పడుతున్న ఇబ్బందులను చూడలేక మానవతా దృక్పథంతో స్పందించిన కుల్కచర్ల మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్, మానవత్వంతో మట్టి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు వెళ్లే దారిలో మట్టి రోడ్డు పూర్తిగా చిద్రమవడంతో, ప్రజల ఇబ్బందులు చూడలేక, మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్, పెర్కంపల్లి బాలయ్య ఆధ్వర్యంలో, బుధవారం రోజు మట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భాన్ని చూసిన పలువురు వెంకటేష్‌ను, అభినందించారు. ఈ సందర్భంలో శ్రీనివాస్ రెడ్డి, చెంద్రయ్య, అల్లం వెంకటేష్, చాకలి బాలురాజ్, హనుమంతు, సోమ్లా, తదితరులు ఉన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):
నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామానికి చెందిన లేగల చిన్న హన్మయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గజ్జి బాలరాజ్, గజ్జి చిన్న, గజ్జి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం


ప్రొసిడింగ్‌లు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 2):** పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం ప్రొసిడింగ్‌లు అందించారు. అనంతరం ఇంటి నిర్మాణాలకు భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, నాయకులు జె.నరేందర్, అంజిలప్ప, జి.మహేశ్, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీలో...

# విస్తృతంగా 100 రోజుల కార్యాచరణ



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 2):**
100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం దమ్మాయి గూడ మున్సిపాలిటీలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి, అవగాహన చర్యలు చేపట్టారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ఇంటింటికీ అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరు చేయాల్సిన అవసరం పై ప్రజలలో చైతన్యం పెంపునకు ప్రచారం నిర్వహించారు. వీధి కుక్కలపై ఏబీసీ క్యాంపెయిన్ చేపట్టారు. పెంపుడు కుక్కల నియంత్రణపై సూచనలు ఇచ్చారు. నివాస ట్రేడ్ లైసెన్సులను వాణిజ్య రకంగా మార్చుకునే విధానంపై సలహాలు ఇచ్చారు. ఎస్ హెచ్ జీ సర్వే, ధృవీకరణ చేపట్టారు. వీధి వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.భువన్ సర్వే, బర్తన్ బ్యాంక్ వాడకం పై ప్రచారం, డ్రైన్లలో చెత్త, మట్టి తొలగింపు, రోడ్ల పక్కన ముల్లు మొక్కల తొలగింపు, గుంతలు పూడ్చడం, ఇళ్లకు విత్తనాల పంపిణీ, ప్రజా మరుగుదొడ్ల పరిశీలన వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాలను కమిషనర్ వెంకట్ రెడ్డి సమీక్షించి, కార్యాలయ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

## : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి అప్పన్న పల్లి చెల్లపూర్ తిమ్మాపూర్ దుంపలపల్లి గ్రామలలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా పాలన పనిచేస్తుందని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అరులైన ప్రతి ఒక్కరికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరూ చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డ్ నుపూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తాం

## : దుబ్బాక పుర కమిషనర్ కె రమేష్ కుమార్





దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని లచ్చపేట పదో వార్డులో నిర్మించిన డంపు యార్డ్ డీఆర్సీసీ సెంటర్ను అతి త్వరలో పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని దుబ్బాక పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం డంపు యార్డు డిఆర్సిసి సెంటర్ను పురపాలిక సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డంపు యార్డులోని తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ చేసేందుకు వాటి నుంచి ఎరువుల తయారీకి రెండు రోజుల్లో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను నియమించనున్నట్లు తెలిపారు. దానితోపాటు మరో వారం రోజుల్లో డీఆర్సీసీ సెంటర్లో విద్యుత్ కనెక్షన్ను ఏర్పాటు చేసి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను చేపడతామన్నారు. డంప్ యార్డ్ కేంద్రంలోకి అపరిచితులు, చెత్త ఏరుకునేవారు రాకుండా దాని చుట్టూ మెష్ కేజ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పురపాలికలో ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి, చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని కోరారు. అనంతరం దుబ్బాక పురపాలిక కార్యాలయంలో ఏఈగా పనిచేస్తూ, బదిలీపై వెళ్తున్న శ్రీకాంత్ కు శాలువా కప్పి వీడ్కోలు పలికారు.నూతన ఏఈగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్ కు శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, పురపాలక సిబ్బంది శ్రీకాంత్, మధుసూదన్, కల్పన మేఘమాల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

## : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం బుధవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 1/ 13 /14 /15 /16 /17/ 18/ 19 వార్డులలో భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల కుటుంబాలు ఎవరికి ఒక నయా పైసా ఇవ్వకుండా నిర్ణీత కాలవ్యవధిలోను ఇండ్లను నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ ముందుంటుంది



రామాయంపేట మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ ఎల్లప్పుడు ముందు ఉంటుంది అని నిజాంపేట మండల శాఖ తపస్ అధ్యక్షులు ఉమ్లా నాయక్ తెలిపారు. 317 బాధితులకు న్యాయం చేయాలని ఆర్థిక భారం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్థిక భారం ఉన్నటువంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి, అర్జున్, ఉమామహేశ్వర్, కృష్ణ గౌడ్, యాదగిరి రెడ్డి, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గడి మైసమ్మ మందిరం 31వ బ్రహ్మోత్సవ ఆహ్వానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ గడి మైసమ్మ మందిరం 31వ బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి బుధవారం నాడు సుప్రభాత ధ్వజారోహణం, 108 కళాశాల ఊరేగింపు, శ్రీ సూక్తపూర్వక అభిషేకము అలంకార పూజ, శాంతి పాఠం, పుణ్యాహవాచనము, చండీయావనము, జీర్లపల్లి వెంకటేశం దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం పూర్ణాహుతి, సుహాసిని పూజ, లలిత పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రాత్రి 9 గంటల సమయంలో శ్రీ సంగమేశ్వర మందిర బృందం చే భజన కార్యక్రమం కూడా చేయబడింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది.

# జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

## : సీఐటీయూ నాయకుడు ఎర్రోళ్ల రవి పిలుపు



కొండాపూర్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ యూనియన్ నాయకుడు ఎర్రోళ్ల రవి కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త లేబర్ కోడు కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. రవి మాట్లాడుతూ, "లేబర్ కోడు రద్దు చేయాల్సిందే. ఇది ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా రూపకల్పన చేయబడింది. ఇది దేశ కార్మిక వర్గం దశాబ్దాల పాటు చేసిన పోరాటాలను పాడుచేసే చర్యగా మేము భావిస్తున్నాం" అని అన్నారు. ఇటీవల శిగాచి కంపెనీలో జరిగిన విషాద ఘటనపై స్పందించిన రవి, అక్కడ ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. "ప్రతి మృత కార్మికుడి కుటుంబానికి కనీసం కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వాలు బాధ్యత నుంచి తప్పించుకోకూడదు. కార్మికుల ప్రాణాలకు రక్షణ ఉండే విధంగా కఠినమైన నిబంధనలు తీసుకురావాలి," అని ఆయన స్పష్టం చేశారు. కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా లక్షలాది కార్మికులు సమ్మెలో పాల్గొననున్న నేపథ్యంలో, ఈ పోరాటాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్మికుడి బాధ్యతగా ఆయన పిలుపునిచ్చారు. "సమ్మె మానవ హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం, సమాజ హితం కోసం. అందరం ఏకతాటిపైకి రావాలి" అని రవి కోరారు.

# తూప్రాన్ లో నేలకొరిగిన భారీ వృక్షం

## - ఒక ఆటో, బైక్ ధ్వంసం - ఒకరికి తలకు గాయాలు





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్ ముందు పెద్ద మసీదు ప్రక్కన మెయిన్ రోడ్డు ప్రక్కన ఆదిత్య షాపింగ్ మాల్ ముందు కొన్ని ఏళ్ల భారీ వృక్షం నేలకొరిగి ఒక ఆటో, బైక్ ధ్వంసం అయ్యింది. గత మూడు రోజులుగా ఎరతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి బుధవారం బ్రాహ్మణపల్లికి చెందిన శివరాజ్ కు తలకు తీవ్ర గాయాలు , ఉదయం నేలకొరిగింది. దీనితో బైక్, ఆటో, రిక్షా పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. చెట్టు నేలకొరిగిన సమయంలో వర్షం కురుస్తుండటంతో ప్రజలు ఎవరు లేరు దీనితో భారీ పెను ప్రమాదం తప్పింది. దీనితో ప్రజలు అధికారులు ఊపిరి పీల్చుకున్నారూ. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్లియరెన్స్ చేశారు.

# ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్, పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి రోగాలు దరిచేరవన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నా